మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

'నైరుతి' ఎప్పుడో!

రుతుపవనాల రాకపై గందరగోళం

తెలుగు రాష్ట్రాల్లో 17 వ తేదీ వరకు ఓ మోస్తరు వానలు

10

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 16.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 352 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

సోమవారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి పగలు 3-32 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 1-14 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-21 నుంచి ఉదయం 8-59 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-43 నుంచి పగలు 1-35 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-20 నుంచి సాయంత్రం 4-13 వరకు. అమృతకాలం: పగలు 2-43 నుంచి సాయంత్రం 4-20 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

తప్పుడు కేసులే రేవంత్ ఫార్ములా!

అందాల పోటీలు.. పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయంటూ రేవంత్ సర్కార్ ఊదర గొట్టింది. పాలన పక్కనబెట్టి.. సీఎం, మంత్రులు అందాల కార్యక్రమం చుట్టూ తిరిగారు. మిస్‌వరల్డ్ పోటీలతో రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదు. పైగా తనను వేధింపులకు గురిచే శారంటూ మిస్ ఇంగ్లండ్ తీవ్ర ఆరోపణలు చేయడంతో అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పరువుపోయింది. దీనిపై ఇప్పటివరకు బాధ్యుల మీద చర్యల్లేవు. **నో ఎంక్వైరీ.. నో కేస్!**

ఎస్ఎల్‌బీసీ.. తలాతోకా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన ప్రాజెక్టు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం మొన్న ఫిబ్రవరిలో కుప్పకూలింది. 8 మంది కార్మికులు సజీవసమాధి అయ్యారు. ఇంతవరకు ఇద్దరి మృతదేహాలను మాత్రమే ప్రభుత్వం వెలికితీయ గలిగింది. టన్నెల్ పనుల్లో నిర్లక్ష్యానికి, సహాయ కార్యక్రమాల్లో అలక్ష్యానికి సంబంధించి ఎవరిపైనా నేటికీ చర్యల్లేవు. **నో యాక్షన్.. నో కేస్!**

సుంకిశాల.. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యానికి మరో ఉదాహరణ. కృష్ణా నీటి ఒత్తిడిని నిలువరించేందుకు నిర్మిస్తున్న ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ నిరుడు ఆగస్టులో కూలింది. హైదరాబాద్ తాగునీటి ప్రాజెక్టు భవితవ్యాన్నే ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటనపై ఏడాది గడిచినా చర్యల్లేవు. **భారీ లాస్.. నో కేస్!**

ఫార్ములా-ఈ రేస్.. దేశం ఆశ్చర్యపోయేలా హైదరాబాద్‌లో నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం. తెలంగాణ ఖ్యాతి, హైదరాబాద్ స్థాయి అంతర్జాతీయంగా ఇనుమడించింది. ఎలక్ట్రిక్ వాహన కంపెనీలు తెలంగాణ వైపు చూశాయి. రూ.700 కోట్ల వరకు పెట్టుబడులు వచ్చాయి. పూర్తి పారదర్శకతతో పోటీలు జరిగాయి. నగదు కూడా అకౌంట్ నుంచి అకౌంట్‌కు బదిలీ అయ్యాయి. పక్కదారి పట్టింబీలేదు. అయినా కోడిగుడ్డుపై ఈకలు పీకేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నది. ప్రోసీజరల్ లోపమే తప్ప అవినీతేమీ లేదని కాంగ్రెస్ మంత్రులే చెప్తున్నా.. అవినీతి నిరోధకశాఖను విచారణకు దింపింది ప్రభుత్వం. **కడుపునిండా అక్కసు.. అందుకే కేటీఆర్‌పై కేస్!**

ఇప్పటికే కేటీఆర్‌పై 14 అక్రమ కేసుల బనాయింపు

హరీశ్‌పై మరో 7.. కాళేశ్వరం కమిషన్‌తో వేధింపులు

ప్రశ్నిస్తున్నోళ్లపైనే కేసులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి

ఈ-రేస్‌పై విచారణ పేరిట కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

నేటి విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరు

'మిస్‌వరల్డ్'తో రాష్ట్రం పరువుతీసిన కాంగ్రెస్ సర్కార్

ఫార్ములా-ఈ తో రాష్ట్రానికి రూ.700 కోట్ల పెట్టుబడులు

అయినా రాజకీయ కక్షతో ఈ-రేస్ రద్దు.. ఉల్టా కేసులు

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ) : రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ప్రశ్నించే గొంతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నొక్కే ప్రయత్నం చేస్తున్నారా? తప్పుడు కేసులు బనాయించడమే రేవంత్ ఫార్ములానా? ఒక్కో సూటి ప్రశ్న శూలంలా గుచ్చుకుంటుంటే.. అక్రమ కేసులు పెట్టించి పగ తీర్చుకుంటున్నారా? అంటే 'అవును' అనే సమాధానమే వినిపిస్తున్నది. ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న వ్యక్తి.. అనుభవలేమి కారణంగా వరుస తప్పిదాలు చేస్తుంటే.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నేతలు వాటిని ప్రశ్నలతో సరిదిద్దే ప్రయత్నం 2వ పేజీలో

2

ప్రశ్నించిన కేటీఆర్‌పై 14 కేసులా?

రాష్ట్రంలో సీఎం రేవంత్ ప్రతీకార పాలన

అణచివేతలు, దౌర్జన్యాలు, కుట్రలే విధానం

ఫార్ములా-ఈ రేస్‌తో పెరిగిన రాష్ట్ర ప్రతిష్ట

ఈ రేస్ రద్దుతో తెలంగాణకు తీరని ద్రోహం

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజం

ప్రజల కోసం రాజీలేని పోరాటం చేస్తున్న కేటీఆర్ గొంతునొక్కేందుకే రేవంత్ సర్కారు అక్రమ కేసులు బనాయిస్తున్నది. మాట్లాడితే కేసు.. శ్వాస తీసుకుంటే కేసు.. తెలంగాణభవన్‌కు నడిచివస్తే కేసు.. ఘోష్ కమిషన్ విచారణ గురించి బయట మాట్లాడితే కేసు.. ఇట్లా 14 కేసులు పెట్టింది. -ఆర్ఎస్ ప్రవీణ్

ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్.. ఆ దేశ గ్యాస్, చమురు క్షేత్రాలే ప్రధాన లక్ష్యంగా దాడులకు దిగుతున్నది. ఆదివారం జరిపిన క్షిపణిదాడితో ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్‌ఫీల్డ్ సౌత్‌పార్స్‌లో భారీగా ఎగిసిపడుతున్న మంటలు

వరల్డ్ వార్-3 దిశగా!

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రం.. రంగంలోకి బ్రిటన్, అమెరికా!

పశ్చిమాసియాలో ఫైటర్‌జెట్లు మోహరిస్తున్న బ్రిటన్

మాపై దాడి చేస్తే కనీవినీ ఎరుగని రీతిలో స్పందిస్తాం

టెహ్రాన్‌కు అమెరికా అధ్యక్షుడి తీవ్ర హెచ్చరికలు

యుద్ధంలో చేరాలని అగ్రరాజ్యానికి ఇజ్రాయెల్ విజ్ఞప్తి

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్నది. పశ్చిమాసియాలో కమ్ముకున్న యుద్ధమేఘాలు క్రమంగా ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, మూడో ప్రపంచ యుద్ధానికి దారితీయొచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్యే జరుగుతున్న ఈ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ కూడా రంగంలోకి దిగొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే పశ్చిమాసియాలో తమ యుద్ధ విమానాలను మోహరిస్తున్నట్టు బ్రిటన్ ప్రకటించింది.

న్యూఢిల్లీ, జూన్ 15: ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య మొదలైన యుద్ధం క్రమంగా ప్రపంచయుద్ధం దిశగా అడుగులేస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. రెండు దేశాలతోపాటు ఆయా పక్షాల వైపు ప్రపంచ దేశాలు తమ సైనికశక్తిని మోహరిస్తుండటం గుబులు రేపుతున్నది. ఇరాన్‌పై యుద్ధంతో తమతో కలవాలని అగ్రరాజ్యం అమెరికాకు ఇజ్రాయెల్ విజ్ఞప్తి చేసినట్టు ఇద్దరు ఉన్నతాధికారులను ఉటంకిస్తూ 'ఆక్సియోస్' తన వార్తా కథనంలో పేర్కొన్నది. ఇరాన్ యురేనియం శుద్ధి కేంద్రాన్ని లోతైన భూగర్భంలో నిర్మించారని, అయితే దానిని ధ్వంసం చేసే శక్తి సామర్థ్యాలు తమకు లేవని, అమెరికా కనుక తమతో యుద్ధంలో కలిస్తే వాటిని సులభంగా ధ్వంసం చేయవచ్చునని ఇజ్రాయెల్ కోరింది. కాగా, ఆ అణు కేంద్రానికి సమీపంలోనే అమెరికన్ తన బాంబర్లను మోహరించిందని ఆ మీడియా సంస్థ వెల్లడించింది. ఆ అణు కేంద్రంపై కనుక అమెరికా దాడికి దిగితే అగ్రరాజ్యం 7వ పేజీలో

ఇరాన్ 'ఎనర్జీ'పై ఇజ్రాయెల్ దాడి

గ్యాస్, ఆయిల్ క్షేత్రాలే లక్ష్యంగా భీకర దాడులు

ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ ఫీల్డ్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్ బలగాలు

ఆర్థిక మూలాలే టార్గెట్

మూడోరోజూ దాడులు

ఇరాన్‌లో సుమారు 400 మంది, ఇజ్రాయెల్‌లో 14 మంది మృతి 7

పైసల్లేవు.. ప్రకటనే భరోసా

- రైతు భరోసా పంపిణీ వాయిదా యోచన
- ఎప్పుడిచ్చేది నేడు ప్రకటించే అవకాశం
- తేదీ ప్రకటిస్తే రైతులు నోరెత్తరనే భావన
- పంచాయతీ ఎన్నికలకు, భరోసాకు లింక్
- ఈ నెలాఖరు నుంచి పంపిణీకి కసరత్తు

హైదరాబాద్, జూన్ 15(నమస్తే తెలంగాణ): వానకాలం పంటల సాగు మొదలవడంతో రైతులంతా రైతుభరోసా పెట్టుబడి సాయం కోసం ప్రభుత్వం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ సర్కారు ఈసారైనా సమయానికి రైతుభరోసా ఇస్తుందో, లేదోననే అందోళన రైతుల్లో నెలకొన్నది. ఈ నేపథ్యంలో రైతులను మరోమారు మభ్యపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. సోమవారం వ్యవసాయ శాఖ నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతుభరోసా పంపిణీపై సీఎం రేవంత్‌రెడ్డి ఒక తేదీని ప్రకటిస్తారని తెలిసింది. తద్వారా రైతులంతా ఆ గడువు తేదీ వరకు రైతు భరోసాపై నోరెత్తరని, దానిపై చర్చ కూడా ఆగిపోతుందని భావిస్తున్నది. ఈలోపు ఏదోలా నిధులు సేకరించి ఎంతోకొంత పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిసింది. నిజానికి ఈ నెల 10వ పేజీలో

కేసీఆర్ రైతు వేదికల్లో రేవంత్ సర్కారు పండుగ!

రైతుల సంఘటితం కోసం కేసీఆర్ ఆరాటం

2,601 రైతు వేదికల్ని కట్టించిన నాటి సీఎం 10

ఇప్పుడు వాటిలో రేవంత్ సర్కారు 'రైతు నేస్తం'

పైసా ఇవ్వకుండా ఏఈవోలపైనే ప్రోగ్రాం భారం

వచ్చే నెలలో.. స్థానిక పోరు

- మొదటగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- తరువాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలకు వెళ్లే యోచన
- నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం
- నేటి మంత్రుల భేటీలో చర్చ!.. ఎన్నికల తేదీపై స్పష్టత!
- పార్టీ నేతల సమావేశంలో మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్, జూన్ 15 (నమస్తే తెలంగాణ): ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నగారా త్వరలోనే మోగనున్నది. ఈ నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ రానున్నది. సోమవారం మంత్రుల సమావేశంలో చర్చించిన తర్వాత ఎన్నికల తేదీలపై మరింత స్పష్టత రానున్నది. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ సర్కారు యోచిస్తున్నది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నికలకు 15 రోజులు మాత్రమే గడువు ఉన్నందున గ్రామాల్లో ఉన్న లోటుపాట్లను సరిదిద్దుకొని ఎన్నికలకు సిద్ధం కావాలి' అని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మూడు రోజుల క్రితం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క 11వ పేజీలో

గడువు ముగిసిన పాలక మండళ్లు

గ్రామ పంచాయతీలు	
12,769	2024 ఫిబ్రవరి 1
మండల పరిషత్‌లు	
539	2024 జూలై 4
జిల్లా పరిషత్‌లు	
28	2024 జూలై 5
మరో 4	2024 ఆగస్టు 5

42% బీసీ కోటాతో ఎన్నికలు జరపాలి

'స్థానికం'లో రిజర్వేషన్ అమలుచేయాలి

కామారెడ్డి డిక్లరేషన్, కులగణన మోసం 11

ఓట్ల కోసమే కాంగ్రెస్ నాటకాలు: వీ శ్రీనివాస్‌గౌడ్

కొత్త పంచాయతీల ఏర్పాటుకు బ్రేక్!

250 కొత్త జీపీల ప్రతిపాదనప్రభుత్వం వద్ద పెండింగ్ 11

కేంద్రం నిర్ణయంతో ఇక ఆమోదం కష్టమే!

ట్రంప్‌పై జనాగ్రహం

- బర్త్‌డే వేళ అమెరికా వ్యాప్తంగా నిరసనలు
- రోడ్లపైకి వేలాది మంది ఆందోళనకారులు 7
- దాదాపు 2 వేల చోట్ల 'నో కింగ్స్' ప్రదర్శనలు

కేదార్‌నాథ్ వద్ద కూలిన హెలికాప్టర్

పైలట్, ఆరుగురు యాత్రికుల దుర్మరణం 7

ఆరు వారాల్లో అయిదో ఘటన

గోదావరిలో గల్లంతైన యువకుల కోసం గాలిస్తున్న గజఈతగాళ్లు

గోదావరిలో ఐదుగురు 9

జలసమాధి

దర్శనానికి వచ్చి.. బాసరలో నదీస్నానం చేస్తుండగా ప్రమాదం

మృతుల్లో ముగ్గురు అన్నదమ్ములు.. అందరూ హైదరాబాద్ వాసులే

బీఆర్ఎస్ నేత కిడ్నాప్‌కు యత్నం

నిర్మల్‌లో దుండగుల అపహరణ.. తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఎస్కేప్ 10

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
Venkobb CHICKEN
సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ కరీంనగర్ జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹78	ఫారం దగ్గర లైవ్ బర్డ్ కి.లో	డ్రస్డ్ స్కిన్‌తో కి.లో
	97	173
	రిటైల్ లైవ్ బర్డ్ కి.లో	స్కిన్‌లెస్ కి.లో
	119	196

Conditions Apply.

MASSEY FERGUSON
పొలాల్లో మాసే మనసు లో టాఫే
DYNA TRACK అతిపెద్ద ఆల్ రౌండర్
సమర్పిస్తున్నాం
మాసే డైనాట్రాక్ 4WD సిరీస్
అతిపెద్ద ఆల్-రౌండర్
TAFE 65 YEARS
MF 254 4WD డైనాట్రాక్ 50HP శ్రేణి (36.76kW)
MF 246 4WD డైనాట్రాక్ 46HP శ్రేణి (33.82kW)
సీల్ చేయబడిన వెనుక యాక్సిల్
ఎక్కువ ఎత్తులో ఉండే PTO
కంపెనీలో ఫిట్ చేయబడిన హై-లగ్ టైర్లు
24 SPEED SUPER SHUTTLE
డ్యూయల్ డయాఫ్రాగమ్ క్లచ్
లోతుగా దున్నడంలో సాటిలేనిది ★★★★★
Product of Superior Technology from TAFE
masseyfergusonindia.com
93479 78857 / 96030 50171